www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 సంచిక: 90 హైదరాబాద్ బుధవారం 18-06-2025 పేజీలు: 05 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## త్వరలో రూ.1,800కోట్లతో ఉపాధి హామీ పనులు

**సిద్దిపేట పవర్ , తెలంగాణ బ్యూరో:** తెలంగాణ వ్యాప్తంగా త్వరలో ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి హామీ కింద రూ. 1,800కోట్ల పనులు మంజూరు చేశామని, ఈ సారి అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తన శాఖలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, ఇతర పెండింగ్ అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది మండలానికి రెండు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 1440 పంచాయతీ కార్యాలయాలు, మరో 1400 అంగన్వాడీ భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు.

నెలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని పనులు చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. ఎంపీడీవోల బదిలీలు, వాహనాల అలవెన్స్‌లకు సంబంధించిన ఫైళ్లకు రెండ్రోజుల్లో క్లియరెన్స్ వస్తుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విధానాన్ని అధ్యయనం చేసేందుకు అధికారుల్ని పంపించనున్నట్లు తెలిపారు. భవనాల నిర్మాణాల కోసం 15 రోజుల్లో టెండర్లు వేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, డైరెక్టర్ సృజన పలువురు అధికారులు పాల్గొన్నారు.



## కిషన్ రెడ్డి అపాయింట్‌మెంట్ కోరిన ఎమ్మెల్యే



- కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ అభ్యర్థన
- సమస్యలు వివరించేందుకు సమయం కేటాయించాలని విజ్ఞప్తి
- ఎక్కడ, ఎప్పుడు కలవాలో నిర్ణయిస్తే వస్తానన్న రాజాసింగ్
- తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అవసరమని వ్యాఖ్య
- వ్యక్తిగత విభేదాలు వీడి ఐక్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు

2

## ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలి: పొంగులేటి



- ధరణి పోర్టల్ వల్ల ప్రతి గ్రామంలో భూ సమస్యలు ఉన్నాయన్న పొంగులేటి
- భూ భారతి చట్టం ద్వారా సమస్యలకు పరిష్కారం చూపాలని సూచన
- ప్రజాపాలన లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్న మంత్రి

2

# గోదావరి-బనకచర్ల వివాదం

## • అన్ని పార్టీల ఎంపీలతో రేపు సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ



- గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చకు తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వ సమావేశం
- బుధవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న భేటీకి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథి
- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు గౌరవ అతిథులుగా ఆహ్వానం
- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, మజ్లిస్ ఎంపీలందరికీ లేఖలు, ఫోన్లు చేసిన ప్రభుత్వం
- ఏపీ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులను దెబ్బతీస్తుందని మంత్రి ఉత్తమ్ ఆందోళన

2



## ప్రభుత్వ టీచర్ల పిల్లలు కార్పోరేట్‌కు.. సర్కారు బడి బాగుపడేదెలా సారూ..?

- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు యత్నం
- మారని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల తీరు
- తమ పిల్లల్ని ప్రైవేటు, కార్పోరేటు పాఠశాలలకు పంపుతున్నారు
- ఇలా అయితే.. సాధారణ ప్రజల్లో నమ్మకం వచ్చేది ఎలా?

2



## పల్లా శ్రీనివాసరావు మాతృమూర్తిని పరామర్శించిన సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబు నాయుడు పల్లా శ్రీనివాసరావు నివాసానికి
- పల్లా తండ్రి సింహాచలం చిత్రపటానికి పుష్పాంజలి
- పల్లా కుటుంబ సభ్యులను పరామర్శించిన ముఖ్యమంత్రి
- విశాఖ-2 ఎమ్మెల్యేగా సింహాచలం సేవలను గుర్తుచేసుకున్న చంద్రబాబు
- సీఎం పరామర్శ తమకు మనోధైర్యాన్ని ఇచ్చిందన్న పల్లా శ్రీనివాసరావు

2

## జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చిన కవిత



- బీసీ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని కవిత పిలుపు
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని ధీమా
- కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్


**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం మిగతా 2వ పేజీలో..

## డేంజర్ జోన్‌లో మెడికల్ కాలేజీలు


వసతుల లేమి, సర్కారు నిర్లక్ష్యంపై ఎన్ఎంసీ సీరియస్

18న విచారణకు రావాలని హెల్త్ సెక్రటరీ, డీఎంఈకి నోటీసులు



2

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంచలనం 600 ఫోన్లు ఒక్కరోజే ట్యాప్!



2

## నేడు సిట్ ముందుకు బీజేపీ నేతలు.. ఫోన్ ట్యాపింగ్ పై విచారణ

3

- ఎంపీలు ఈటల, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు హాజరయ్యే అవకాశం..
- సాధారణ ఎన్నికల సమయంలో ఈ ముగ్గురి ఫోన్లను ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తింపు..
- 2023 నవంబర్ 15 నుంచి ఈ ముగ్గురి ఫోన్లు ట్యాప్ చేసినట్లు పోలీసుల వద్ద ఆధారాలు





## పల్లా శ్రీనివాసరావు మాతృమూర్తిని పరామర్శించిన సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబు నాయుడు పల్లా శ్రీనివాసరావు నివాసానికి
- పల్లా తండ్రి సింహాచలం చిత్రపటానికి పుష్పాంజలి
- పల్లా కుటుంబ సభ్యులను పరామర్శించిన ముఖ్యమంత్రి
- విశాఖ-2 ఎమ్మెల్యేగా సింహాచలం సేవలను గుర్తుచేసుకున్న చంద్రబాబు
- సీఎం పరామర్శ తమకు మనోధైర్యాన్ని ఇచ్చిందన్న పల్లా శ్రీనివాసరావు

**సిద్దిపేట పవర్, ఆంధ్రప్రదేశ్:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును పరామర్శించారు. సోమవారం సాయంత్రం విశాఖపట్నం సీతంపేటలోని పల్లా శ్రీనివాసరావు స్వగృహానికి వెళ్లిన ముఖ్యమంత్రి, ఇటీవల మరణించిన ఆయన తండ్రి పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు... పల్లా సింహాచలం విశాఖ 2 నియోజకవర్గ శాసనసభ్యుడిగా ప్రజలకు, నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాతృమూర్తి మహాలక్ష్మిని, అన్నయ్య పల్లా శంకర్రావును చంద్రబాబు పరామర్శించారు.

ఇటువంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తమ నివాసానికి వచ్చి ఆత్మీయంగా పరామర్శించడం తమ కుటుంబ సభ్యులకు ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చూపిన అభిమానానికి తాము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటామని ఆయన సోషల్ మీడియా వేదికగా తన భావాలను పంచుకున్నారు. ఈ పరామర్శ తమకు కొండంత అండగా నిలిచిందని ఆయన తెలిపారు.

## మాతృభాషలో నీట్‌కు అంతంతే.. అన్నిభాషల్లోనూ తగ్గిన దరఖాస్తులు

- ఇంగ్లిష్‌లోనే పరీక్ష రాస్తున్న అత్యధికులు
- 13 ప్రాంతీయ భాషల్లో నీట్
- అయినా ఇంగ్లిష్‌పైనే మక్కువ

**హైదరాబాద్ జూన్ 17బ):**

మాతృభాషల్లో నీట్ పరీక్షకు విద్యార్థుల నుంచి స్పందన కానరావడం లేదు. ప్రాంతీయ భాషల్లో రాసుకునే అవకాశమిచ్చినా.. విద్యార్థుల సంఖ్య అంతంత మాత్రంగానే ఉంటున్నది. అత్యధికులు ఇంగ్లిష్‌లోనే నీట్ పరీక్ష రాస్తున్నారు. 2019 నుంచి నీట్‌ను ఇంగ్లిష్, హిందీతోపాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మరాఠీ, మలయాళం, ఒడియా, తమిళ్, తెలుగు, ఉర్దూ భాషల్లోనూ నిర్వహిస్తున్నారు. అయితే ఈ సారి దాదాపు అన్నిభాషల్లో దరఖాస్తులు తగ్గాయి. మొత్తం 22.09లక్షల మంది దరఖాస్తు చేస్తే, అత్యధికంగా 18.22లక్షల మంది ఇంగ్లిష్‌లో నీట్ రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. తెలుగులో నీట్ రాసేందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపడంలేదు. 2019 నుంచి ఇదే పరిస్థితి నెలకొంటున్నది. 2019 నుంచి 2025 వరకు దరఖాస్తులు ఎప్పుడు రెండువేలు దాటలేదు. 2019లో 700 మంది దరఖాస్తు చేసుకోగా, 2020లో అత్యధికంగా 1,624 మంది దరఖాస్తు చేసుకున్నారు.

ఈ ఏడేండ్లల్లో ఇదే అత్యధికం. ఈ సారి ఏకంగా 907కు పడిపోయాయి. జాతీయ భాష అయిన హిందీలో నీట్ రాసేందుకు నిరుడు 3.57లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే, ఈ సారి ఆ సంఖ్య 3.28లక్షలకు తగ్గింది. బెంగాలీలో నిరుడు 48వేల మంది దరఖాస్తు చేస్తే ఈ సారి 38 వేలు మాత్రమే దరఖాస్తు చేశారు. గుజరాతీలో నిరుడు 58 వేల మంది ఉండగా.. ఈ సారి 53వేల మంది మాత్రమే దరఖాస్తు చేశారు. తమిళ్‌లో నిరుడు 36వేల మంది రాస్తే, ఈ సారి 26వేలకు పడిపోయింది.

మళయాలంలో 2019, 2020లో ఒక్కరు కూడా దరఖాస్తు చేయలేదు. ఈ సారి కేవలం 170 మంది మాత్రమే దరఖాస్తులు సమర్పించారు. మరాఠీలో రాసేందుకు 2019లో ఏకంగా 31,239 మంది దరఖాస్తు చేశారు. ఇప్పుడు వీరి సంఖ్య కేవలం 927 మంది మాత్రమే. 2019లో ఒడియాలో 31,490 మంది దరఖాస్తు చేస్తే.. ఇప్పుడు 812కు పరిమితమయ్యింది. పంజాబీ భాషలో 2019, 2020లో ఒక్కరంటే ఒక్కరు కూడా దరఖాస్తు చేయలేదు. నిరుడు 214 మంది దరఖాస్తు చేస్తే, ఈ సారి 170కి పడిపోయింది.

## ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలి: పొంగులేటి

- ధరణి పోర్టల్ వల్ల ప్రతి గ్రామంలో భూ సమస్యలు ఉన్నాయన్న పొంగులేటి
- భూ భారతి చట్టం ద్వారా సమస్యలకు పరిష్కారం చూపాలని సూచన
- ప్రజాపాలన లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్న మంత్రి



**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ కారణంగా రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో వందలాది కుటుంబాలు తీవ్ర భూ సమస్యలతో సతమతమవుతున్నాయని, తెలంగాణ సమాజంలో భూమి అత్యంత కీలకమైన అంశమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటినీ 'భూ భారతి' చట్టం ద్వారా పరిష్కరించాలని ఆయన జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈరోజు సచివాలయంలో పలువురు నూతన కలెక్టర్లు, అధికారులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ధరణి పోర్టల్‌తో తలెత్తిన చిక్కుల వల్ల రైతులు, ప్రజలు పడిన కష్టాలకు చరమగీతం పాడాలన్నారు. 'భూ భారతి', రెవెన్యూ సదస్సుల ద్వారా వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాబోయే రెండు నెలలు రెవెన్యూ శాఖకు చాలా కీలకమైనవని, భూ సమస్యల పరిష్కారానికి నిర్దేశించిన ఆగస్టు 15వ తేదీ నాటికి చట్టబద్ధమైన అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన మొదలై సుమారు ఏడాదిన్నర కావస్తోందని మంత్రి గుర్తుచేశారు. ఎవరూ ఊహించని రీతిలో భూ సమస్యలను పరిష్కరిస్తూ, సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాల్సిన బృహత్తర బాధ్యత కలెక్టర్లపై ఉందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కలెక్టర్లు కూడా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంత్రిని కలిసిన వారిలో కొత్తగా నియమితులైన సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, సిద్దిపేట కలెక్టర్ హైమావతి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, నిజామాబాద్ కలెక్టర్ వినయకృష్ణారెడ్డితో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ స్పెషల్ సెక్రటరీ రాజీవ్‌గాంధీ హనుమంత్ ఉన్నారు.

### ప్రభుత్వ టీచర్ల పిల్లలు కార్పోరేట్‌కు..

# సర్కారు బడి బాగుపడేదెలా సారూ..?

- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు యత్నం
- మారని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల తీరు
- తమ పిల్లల్ని ప్రైవేటు, కార్పోరేటు పాఠశాలలకు పంపుతున్నారు
- ఇలా అయితే.. సాధారణ ప్రజల్లో నమ్మకం వచ్చేది ఎలా?



**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించింది. అన్ని స్థాయిల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలను ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు. ప్రభుత్వ టీచర్లలో బోధనా సామర్థ్యం పెంచేందుకు ఈసారి శిక్షణ కూడా ఇచ్చారు. ఇప్పటికే.. రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా మారాయి. మంచి భవనాలు, రంగురంగుల బొమ్మలతో గోడలు, అత్యాధునిక వసతులతో క్లాస్ రూమ్‌లు, నాణ్యమైన విద్యాబోధన, పైగా ఇంగ్లిష్ మీడియం కూడా ప్రవేశపెట్టారు. ప్రభుత్వం ఏం చేసిన కొందరి తీరు మాత్రం మారడం లేదు.

ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల తీరు మాత్రం అస్సలు మారడం లేదు. వాళ్లు మాత్రం తమ పిల్లలను ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు.. బడి బాట లాంటి కార్యక్రమాల్లో మాత్రం సాధారణ ప్రజల పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని నినాదాలు, ఉపన్యాసాలు ఇస్తున్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇప్పటికీ సర్కారు పాఠశాలలపై నమ్మకం కలగడం లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం కావాలి.. కానీ ప్రభుత్వం బడి వద్దా? అంటూ నిలదీస్తున్నారు. కానీ ఆయా ఉపాధ్యాయులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. మొదట ఈ టీచర్ల తీరులో మార్పు రావాలని యువకులు కోరుతున్నారు. మీరే ప్రభుత్వ పాఠశాలలను విశ్వసించకుంటే.. సాధారణ ప్రజలు ఎలా నమ్ముతారు? అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. ప్రైవేటు శక్తులు విద్యను వ్యాపారంలా మార్చేశాయి. మధ్యతరగతి కుటుంబం ఇద్దరు పిల్లలను కూడా ప్రైవేటు బడుల్లో చదివించలేకపోతోంది. జీతం కంటే పాఠశాలల ఫీజులే అధికమవుతున్నాయి. అయినా తమ పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలని తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడుతూ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్నారు.

సర్కారు బడులు రాను రాను మారుతున్నాయి. ఇటీవల రేవంత్ ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ.. ప్రముఖ స్వచ్ఛంద సంస్థలతో ఇటీవల పరస్పర అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్‌టెక్ సదుపాయాలు కల్పించనుంది.

**ఆ ఆరు సంస్థలు ఇవే..**

నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్‌స్టెప్ ఫౌండేషన్: కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ప్లాట్‌ఫాంతో 540 పాఠశాలల్లో ఇప్పటికే పనిచేస్తోంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో ఐదు వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు తన సేవలు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతో పాటు గణితంలో ప్రాథమికాంశాలను ఈ సంస్థ బోధిస్తుంది.

**ఫిజిక్స్ వాలా:** ఇంటర్ విద్యార్థులను నీట్, జేఈఈ, క్యాట్ పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు శిక్షణ అందిస్తుంది.

**ఖాన్ అకాడమీ:** రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్) శిక్షణను అందజేస్తుంది.

**ప్రజ్వల ఫౌండేషన్:** 612వ తరగతి వరకూ విద్యార్థులకు బాలసురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది.

**పైజామ్ ఫౌండేషన్..** 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్, కంప్యుటేషనల్ థింకింగ్‌పై శిక్షణ ఇస్తుంది.

**ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ:** రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేల మందికి పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు.. బాలికల అక్షరాస్యత, విద్యావకాశాలను మెరుగుపరుస్తుంది.

# గోదావరి- బనకచర్ల వివాదం

- గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చకు తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వ సమావేశం
- బుధవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న భేటీకి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథి
- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు గౌరవ అతిథులుగా ఆహ్వానం
- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, మజ్లిస్ ఎంపీలందరికీ లేఖలు, ఫోన్లు చేసిన ప్రభుత్వం
- ఏపీ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులను దెబ్బతీస్తుందని మంత్రి ఉత్తమ్ ఆందోళన



**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరిబనకచర్ల లింక్ ప్రాజెక్టుపై అనుసరించాల్సిన తదుపరి వ్యూహంపై చర్చించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశం రేపు సాయంత్రం 4 గంటలకు జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు.

ఈ కీలక భేటీకి రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఆహ్వానాలు పంపామని, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల ఎంపీలకు వ్యక్తిగతంగా ఫోన్లు చేసి సమావేశానికి రావాల్సిందిగా కోరినట్లు ఆయన వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "ట్రైబ్యునల్ తీర్పులకు, చట్టాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరిబనకచర్ల ప్రాజెక్టును చేపట్టాలని చూస్తోంది. ఈ విషయంపై మేము ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి మా అభ్యంతరాలను తెలియజేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను కూడా కేంద్రానికి లేఖలు రాశాం. కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిసి ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రజల నీటి హక్కులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వివరించాం" అని తెలిపారు.

ప్రస్తుతం కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద ఉన్న గోదావరిబనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీఫీజబిలిటీ నివేదికను తిరస్కరించాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. "ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుంది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకుగాను ఎంపీలందరి అభిప్రాయాలను తీసుకోవాలని నిర్ణయించాం. అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశాం" అని ఆయన స్పష్టం చేశారు.

## జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చిన కవిత

మొదటిపేజీ తరువాయి

చేశారు. బీసీలందరూ ఈ విషయంలో చైతన్యవంతులు కావాలని ఆమె పిలుపునిచ్చారు. బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే, పదవులు వాటంతటవే బీసీ బిడ్డల కాళ్ల దగ్గరకు వస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కామారెడ్డిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించిన డిక్లరేషన్‌ను సాధించేంత వరకు పోరాడుతామని ఆమె అన్నారు. మెదక్ జిల్లాలో "కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్ల సాధన" అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి కవిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇది రాజకీయ వేదిక కాదని, మానవ హక్కుల వేదిక అని ఆమె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు వేర్వేరుగా రిజర్వేషన్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు బిల్లును ఢిల్లీకి పంపామని, ఇక తమకేమీ సంబంధం లేదన్నట్లుగా మాట్లాడుతున్నారని ఆమె విమర్శించారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడారా అని ఆమె ప్రశ్నించారు. బీసీ బిల్లు ఆమోదం పొందితే బీసీలకు ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, తగినన్ని నిధులు వస్తాయని కవిత అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి కొరవడిందని ఆమె ఆరోపించారు. బీసీ బిల్లును సాధించేందుకు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకురావాలని కవిత కోరారు. ఈ బిల్లు ఆమోదం కోసం ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగంగా జూలై 17వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా రైల్ రోకో కార్యక్రమాన్ని చేపడతామని ఆమె ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తేల్చకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని చూస్తోందని కవిత ఆరోపించారు.

## కిషన్ రెడ్డి అపాయింట్‌మెంట్ కోరిన ఎమ్మెల్యే రాజాసింగ్

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ అభ్యర్థన


**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డితో వ్యక్తిగతంగా సమావేశమయ్యేందుకు అవకాశం కోరారు. కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లాలని భావిస్తున్నందున, వ్యక్తిగతంగా కలిసేందుకు సమయం ఇవ్వాలని రాజాసింగ్ మంగళవారం విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎక్కడ, ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియజేస్తే, తాను అక్కడికే వచ్చి కలుస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ ప్రభుత్వం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలను పక్కనబెట్టి, రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరూ సమష్టిగా పనిచేస్తేనే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంచలనం... 600 ఫోన్లు ఒక్కరోజే టాప్!

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..
- సాధారణ ఎన్నికల సమయంలో ట్యాపింగ్ కు పాల్పడిన ప్రణీత్ రావు గ్యాంగ్..
- ఒకే రోజు 600 ఫోన్లను ట్యాప్ చేసిన ప్రభాకర్ రావు..
- ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు ట్యాప్



**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలకమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మావోయిస్టుల పేరు చెప్పి ఫోన్ ట్యాపింగ్ కి ప్రభాకర్ రావు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో 600 మంది మావోయిస్టులకు సహాయం చేస్తున్నారని చెప్పి 600 ఫోన్ నెంబర్లను రివ్యూ కమిటీకి ఇచ్చి ట్యాపింగ్ కి పాల్పడ్డారు.. అయితే, ప్రతి రెండు నెలలకు ఒకసారి రివ్యూ కమిటీ సమావేశం అవుతుంది. ఈ సమావేశంలో ఎవరెవరు ఫోన్లు ట్యాప్ చేస్తారనే విషయం మీద చర్చ జరుగుతుంది. ఈ 600 ఫోన్ నెంబర్లను రివ్యూ కమిటీకి ప్రభాకర్ రావు సమర్పించాడు.. ఆ తర్వాత ఆ ఫోన్ నెంబర్లను రివ్యూ కమిటీ నేరుగా డీవోపీటీకి పంపించడం జరిగింది. మావోయిస్టులు ఎన్నికల సమయంలో చాలా యాక్టివ్ గా తయారయ్యారని, చాలామంది సానుభూతిపరులు ఉన్నారని, వారికి సహాయం చేస్తున్నారని, మావోయిస్టులకు డబ్బులు ఇస్తున్నారని, షెల్టర్ కల్పిస్తున్నారని చెప్పి ప్రభాకర్ రావు ఆ ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ కు పర్మిషన్ తీసుకున్నాడు.. ఇక, రివ్యూ కమిటీ మాత్రం ఎలాంటి నెంబర్ల మీద వెరిఫికేషన్ చేసుకోకుండానే అనుమతి ఇవ్వడం జరిగింది.

అయితే, మావోయిస్టుల పేర్ల మీద ఏకంగా రాజకీయ నాయకులతో పాటు ప్రతిపక్ష అధికారపక్ష, వ్యాపారవేత్తలు, జర్నలిస్టు మీడియా చైర్మన్లు, జడ్జిలు, పోలీస్ అధికారులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ఫోన్ నెంబర్లకు ప్రభాకర్ రావు దొడ్డి దారిన ట్యాపింగ్ కి పర్మిషన్ తెచ్చుకున్నాడు. ఇక, ఈ పర్మిషన్ తీసుకున్న తర్వాత నవంబర్ 15వ తేదీ నుంచి 600 సెల్ ఫోన్లపై ట్యాపింగ్ చేయడం ప్రారంభించాడు. సాధారణ ఎన్నికల్లో మొత్తంగా అప్పటి ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్, బీజేపీ, వామపక్షాలకు చెందిన కీలక నేతలతో పాటు వాళ్ళ అనుచరులు, కుటుంబ సభ్యుల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేశారని తెలిపారు. 3 రోజుల పాటు ప్రభాకర్ రావును విచారించినప్పుడు ఈ విషయమే వెలుగులోకి వచ్చింది. అయితే, ప్రభాకర్ రావు మాత్రం తాను వృత్తిలో భాగంగానే ట్యాపింగ్ చేశానని ఎక్కడ ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని వెల్లడించారు. అప్పటి ప్రతిపక్ష నేతలకు ఎవరైనా ఆర్థిక సహాయం చేస్తూ ఉంటే ఆ సమాచారం వెంటనే ప్రణిత్ రావుకు వచ్చే విధంగా ఏర్పాటు చేసుకున్నాడు.. ముందస్తుగా ప్రణీత్ రావు దగ్గర అందరి సెల్ ఫోన్ నెంబర్లు, డబ్బు ఉండేది అన్నారు.

ఇక, దాని ఆధారంగా ప్రతిపక్ష నేతలకు ఆర్థిక సాయం చేస్తున్న వారి వివరాలు వచ్చి రావడంతోనే వెంటనే భుజంగరావుకు ప్రణీత్ రావు సమాచారం ఇచ్చేవాడు. దీంతో భుజంగరావు నేరుగా స్థానిక టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులకు ఫోన్ చేసి ప్రతిపక్ష నేతలకు డబ్బులు పంపిస్తున్న వారి వివరాలను చెప్పేవాడు. దీంతో పాటుగా భుజంగరావు హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ కి సమాచారం ఇచ్చేవాడు. ఆ తర్వాత రాధాకిషన్ ఆ ఫోన్లను ట్రాక్ చేసి డబ్బులను స్వాధీనం చేసుకునేవాడు. అదే మాదిరిగా రాజకీయ ఎత్తుగడలు ఏదైనా వేస్తే వెంటనే ప్రణీత్ రావు, భుజంగరావును అలర్ట్ చేస్తే.. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు భుజంగరావు చెప్పేవాడు అని తేలింది. ముఖ్యంగా, టిఆర్ఎస్ పార్టీ నుంచి వెళ్లి ఇతర పార్టీలో చేరిన నాయకులకు సంబంధించిన ప్రతి చిన్న వివరాలను కూడా ఈ ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు.. ఇందులో రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, రఘునందన్ రావుతో పాటు డీఎస్, ఆయన కుమారుడు అరవింద్ సహా పలువురి ఫోన్లను ట్యాప్ చేశారు. మరోవైపు, బీఆర్ఎస్ ఖచ్చితంగా కొన్ని స్థానాలను గెలుచుకోవాలి ఆ స్థానాలలో ప్రత్యర్థుల కదిలికలను ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు.. ఏది ఏమైనప్పుడు కూడా 600 మంది రాజకీయ, వ్యాపారస్థులకు చెందిన సమాచారాన్ని ట్యాపింగ్ చేయడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో పెను తుఫాన్ సృష్టిస్తుంది.



## మున్సిపల్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ సమక్షంలో బీజేపీ దుబ్బాక మున్సిపల్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కాషాయ జెండాను ఎగురవేస్తాము**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 17** దుబ్బాక పట్టణంలోని ఎంపీ నివాసంలో మంగళవారం నాడు మున్సిపల్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ సమక్షంలో బీజేపీ దుబ్బాక మున్సిపల్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది.ఈ నూతన కమిటీలో మున్సిపల్ జనరల్ సెక్రెటరీలు గా ఆకుల నరేష్, గట్టు ప్రసాద్, ఉపాధ్యక్షులుగా మద్దుల యాదవరెడ్డి,బొమ్మేరా సంపత్,నవ్యరెడ్డి,కనకరాజు, సెక్రెటరీలు వడ్ల భరత్ చారి, మహిపాల్ యాదవ్, లొంకాని రాజేందర్, నాగరాజు చారి, కోశాధికారి గా మద్ది సంతోష్, పలువురు కార్యవర్గ సభ్యులుగా నియామకం అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తాం, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కాషాయ జెండాను ఎగురవేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ దుబ్బాక అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్ చారి, మాజీ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు సుభాష్ రెడ్డి ,దిశ కమిటీ మెంబెర్ సుంకోజ్ ప్రవీణ్,తొగుట రవీందర్, రమణ రెడ్డి రమేష్ రెడ్డి,పల్లె మనోజ్,మెరుపుల సాయి గౌడ్,బొప్పాపూర్ నరేష్, పలువురు పాల్గొన్నారు.






## హరితహారం పేరుతో బడినే బంధయ్యేలా చేశారు

- అభివృద్ధి పేరుతో అందని ద్రాక్షగా మారిన విద్య.
- నిరుపయోగంగానే స్మశానవాటిక, క్రీడా ప్రాంగణం, ఫంక్షన్ హాల్.
- ఏళ్ల క్రితం దరఖాస్తు పెట్టిన వేయని మోరీలు, సి.సి. రోడ్లు.



ఒకప్పుడు 'బంగారుపల్లె' గా పేరుగాంచిన బంజెరుపల్లి గ్రామం అభివృద్ధి,అధికారం పేరుతో గత పాలకులు అంధకారంలోకి నెట్టేశారు. మౌలిక సదుపాయాలకు బదులుగా నిరుపయోగంగా పడుండే స్మశాన వాటిక, ఫంక్షన్ హాల్ నిర్మాణాలకి పేదల భూములను దౌర్జన్యంగా లాగి వారికి భూమి లేకుండా చేసి వాటిని ఉపయోగపడకుండా చేశారు. కొత్త గ్రామపంచాయతీ అయినా ఏండ్ల నాటి నుండి పెట్టిన దరఖాస్తులను పక్కన పెట్టి కొంతమంది దళారులు ఇష్టానురీతిలో వారి వారి కాలనీకే సిసి రోడ్లు మోరీలు వేయించారు. గ్రామంలో ఎవరిని కదిలించిన భూ సమస్యలే తలెత్తుతున్నాయి కానీ వాటిని సరిచేసే ప్రత్యామ్నాయదారులు కనుమరుగయ్యాయి. ఏళ్లుగా ఎదురు చూస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పుడు ఇస్తానంటున్న ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహుల ఊసే లేకుండా ప్రభుత్వవైఖరి కొనసాగుతుంది. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే ఆలోచనతో తల్లిదండ్రులు వేలరూపాయల అప్పుగా తెచ్చి ప్రైవేట్ స్కూళ్లకు ఖర్చు చేయాల్సిన దుస్థితి. జ్వరాలు, వైరల్ ఫీవర్ కి ఇంజక్షన్ కూడా చేయలేని పరిస్థితిలో గ్రామ వైద్య సదుపాయాలు ఉన్నాయని ఇప్పటికైనా ప్రజలు అమ్ముడుపోకుండా ఉంటే వీటిని సరిచేసే అవకాశం ఉందని గ్రామవాసి తెలియకజేశారు.





# నేడు సిట్ ముందుకు బీజేపీ నేతలు.. ఫోన్ ట్యాపింగ్ పై విచారణ

- ఎంపీలు ఈటల, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు హాజరయ్యే అవకాశం..
- సాధారణ ఎన్నికల సమయంలో ఈ ముగ్గురి ఫోన్లను ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తింపు..
- 2023 నవంబర్ 15 నుంచి ఈ ముగ్గురి ఫోన్లు ట్యాప్ చేసినట్లు పోలీసుల వద్ద ఆధారాలు

**హైదరాబాద్ జూన్ 17(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలకమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మావోయిస్టుల పేరు చెప్పి ఫోన్ ట్యాపింగ్ కి ప్రభాకర్ రావు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో సుమారు 600 మంది ఫోన్లను ట్యాప్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేపు సిట్ అధికారుల ముందుకు బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు హాజరయ్యే అవకాశం ఉంది. సాధారణ ఎన్నికల సమయంలో ఈ ముగ్గురి ఫోన్లను ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తించింది. 2023 నవంబర్ 15వ తేదీ నుంచి ఈ ముగ్గురి ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆధారాలు సేకరించారు పోలీసులు.

అయితే, బీజేపీ నేతలు, వాళ్ల ముఖ్య అనుచరులు, కుటుంబ సభ్యుల ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు పేర్కొన్నారు. బీజేపీ నేతల రాజకీయ ఎత్తుగడలను ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు తెలుసుకున్నారు. భారతీయ జనతా పార్టీ నేతలకు ఆర్థిక సహాయం చేస్తున్న వారి ఫోన్లు ట్యాపింగ్ చేసి ఆ సమాచారాన్ని భుజంగరావుకు ఆయన చేర వేసినట్లు తేలింది. దీంతో బీజేపీ నేతల నియోజక వర్గాల్లోని బీఆర్ఎస్ నాయకులకు భుజంగరావు సమాచారం ఇచ్చే వారని సిట్ అధికారులు గుర్తించారు.

మరోవైపు, రేపటి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆల్ పార్టీ మీటింగ్ కు బీజేపీ దూరంగా ఉండే అవకాశం ఉంది. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్



రెడ్డి ఫోన్ కూడా ట్యాపింగ్ కు గురైనట్లు తేలింది. ఆయన్ను సిట్ ముందు హాజరు కావాలని అధికారులు కోరారు. రెండు, మూడు రోజుల్లో సిట్ ముందుకు వెళ్లనున్న ప్రేమేందర్ రెడ్డి. ఆయనతో పాటు బీజేపీ ఆఫీస్ సిబ్బందిలో కొందరి ఫోన్లు కూడా ట్యాపింగ్ అయినట్లు సమాచారం.

## నిరుపేద మృతుడు కుటుంబానికి అండగా హరీష్ రావు

**నంగునూరు జూన్ 17 సిద్దిపేట పవర్**

నంగునూరు మండలం నాగరాజుపల్లి గ్రామం గొల్ల కురుమ నిరుపేద కుటుంబానికి చెందిన ముక్కెర రాజయ్య (62) సోమవారం మధ్యాహ్నం కాలుజారి బావిలో పడి అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది ఇట్టి విషయాన్ని నాగరాజు పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పాకాల కల్పనా బాబు బీ ఆర్ యస్ మాజీ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లగా విషయం తెలుసుకున్న హరీష్ రావు తక్షణ ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలను గ్రామ పెద్దల సమక్షంలో మృతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పాకాల కల్పనా బాబు పార్టీ అధ్యక్షులు దుబ్బుడు శ్రీకాంత్ రెడ్డి ముక్కెర మల్లేశం పాకాల రవి రాజిరెడ్డి గుండెల్లి సంపత్ అనిల్ రెడ్డి మహేందర్ చెరువు శ్రీనివాస్ చెరువు రాజ తదితరులు పాల్గొన్నారు



## టీపీసీసీ చీఫ్ కు కేటీఆర్ లీగల్ నోటీసు

**ఫోన్ ట్యాపింగ్ పేరిట పీసీసీ అధ్యక్షుడు చేసిన అసత్య ఆరోపణలపై మండిపడ్డ కేటీఆర్**




**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:** హామీలు అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ సర్కార్ తన చేతికానితాన్ని కప్పిపుచ్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి రాద్ధాంతం చేస్తుందన్న కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా తమపై, తమ పార్టీ నేతలపై ఇంతటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ పేరిట పీసీసీ అధ్యక్షుడు చేసిన అసత్య ఆరోపణలపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహేష్‌కుమార్ గౌడ్‌కు లీగల్ నోటీసులు పంపించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హామీలు అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ సర్కారు తన చేతికానితాన్ని కప్పిపుచ్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి రాద్ధాంతం చేస్తోందని దుయ్యబట్టారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా తమపై, తమ పార్టీ నేతలపై ఇంతటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. వెంటనే బేషరతుగా మహేష్ కుమార్ గౌడ్ క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చట్టాలను గౌరవించే వ్యక్తులుగా అక్రమంగా పెట్టిన కేసు విచారణకు సైతం హాజరై సహకరించామని తెలిపారు. ఆరు గ్యారెంటీలను, 420 హామీలను పూర్తిగా గాలికొదిలేసి ఇలాంటి దిక్కుమాలిన చర్యలకు పాల్పడితే సహించే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు. అడ్డగోలుగా మాట్లాడితే బీఆర్ఎస్ శ్రేణులు కూడా చూస్తూ ఊరుకోబోరని తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అత్యంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నేతలకు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని తేల్చిచెప్పారు. స్థానిక ఎన్నికల్లో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలనే దురుద్దేశంతోనే మరోసారి ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు తప్ప, ఈ లొట్టపీసు కేసుతో ఒరిగేదేమీ లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్ అబద్ధాలు చెప్పడంలో పోటీపడుతున్నట్టు కనిపిస్తోందని, రాష్ట్రాన్ని నడిపించే సత్తా, సామర్థ్యం లేకపోవడంతోనే ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ కుట్రలతో కాలం వెల్లదీసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయంగా పబ్బం కడుక్కునేందుకు చేసే ఇలాంటి దుర్మార్గపూరిత వ్యాఖ్యలపైన మహేష్ కుమార్ గౌడ్ లాంటి నాయకులను కోర్టులకు ఈడుస్తామని కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పటికైనా పరిపాలనపైన దృష్టి పెట్టి, అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు, ప్రతిపక్ష నాయకులపైన ప్రాపగాండా చేయడం మానాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజలకు మంచి చేసే అంశాల పైన దృష్టిసారించాలని హితవు పలికారు.



## అట్టహాసంగా ప్రజా నేత హర్కర వేణుగోపాలరావు పుట్టినరోజు వేడుకలు...

- జన నేత జన్మదిన వేడుకల్లో నిమగ్నమైన పార్టీ శ్రేణులు.. రాష్ట్ర ప్రజానీకం...
- రడం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

**సిద్దిపేట పవర్ సిద్దిపేట బ్యూరో:** జన హృదయ నెత.. ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకుడు రాష్ట్ర హర్కర వేణు గోపాల్ రావు యని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రడం కిరణ్ కుమార్ అన్నారు వేణుగోపాల్ రావు పుట్టినరోజు సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రడం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్స్ తదితర కార్యక్రమాలు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘనంగా యావత్ రాష్ట్రం లో పల్లె నుండి పట్టణం వరకు ప్రతి వాడ.. ప్రతి గల్లీ లో హర్కర వేణు గోపాల్ రావు గారి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు అన్న అంటే నేను ఉన్న అని, ఆపద వస్తే అపద్బాంధవునిల నిత్యం ప్రజల మద్యే ఉంటు ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకులు హర్కర వేణు గోపాల్ రావు అంటూ ఆయన అన్నారు గుండె నిండా ప్రేమ తో నిండు మనసుతో గొప్ప అభిమానాన్ని రాష్ట్రం లో ఎక్కడ చూసినా ప్రజలు కొలహాలంగా ఉత్సాహంగా జన నెత జన్మదినోత్సవాలు జరుపుకున్నారు అని అన్నారు రాష్ట్రం లో అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు హర్కర వేణు గోపాల్ రావు ఎల్లప్పుడూ ఆరోగ్యం గా ఉండాలని ప్రజా సేవలో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ప్రార్థించారు.

## విద్యార్థులకు ఓపెన్ హౌస్

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:** సిటిజన్ స్కూల్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఫంక్షన్ నిర్వహించే విధులు రికార్డ్స్ గురించి టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ అవగాహన కల్పించారు. సిటిజన్ స్కూల్ విద్యార్థులు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా టూటౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ విద్యార్థులకు ఫిర్యాది ఎలా స్వీకరిస్తారు. కేసు నమోదు ఎఫ్ఐఆర్, ఒక వ్యక్తి పై కేసు నమోదు అయితే ఎన్ని రికార్డులలో అతని పేరు ఉంటుంది, పోలీస్ స్టేషన్ చుట్టూ ఆవరణ పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ ఫంక్షన్ ఎలా జరుగుతుంది. పోలీసులు నిర్వహించే విధులు పెట్రోల్ కార్, బ్లూ కోల్ట్స్, రైటర్, సెక్షన్ ఇన్చార్జి విధులు, డయల్ 100 కాల్ వస్తే పోలీసులు ఏ విధంగా సంఘటన స్థలానికి చేరుకుంటారు, ప్రజల రక్షణ గురించి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థి దశలో ఏదైనా కేసు నమోదు అయితే ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం ఉండదు అని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు




## మహిళల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన పాస్టర్ పై చర్యలు తీసుకోవాలి

- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మహిళలు
- చిలకలూరిపేట పాస్టర్ షాలెం రాజు పై గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం జూన్ 17:** మహిళల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన పాస్టర్ పై చర్యలు తీసుకోవాలని మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో సంతోషి సేవా పరిషత్, హైందవ సోదరీమణుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా చిలకలూరిపేట చర్చ్ పాస్టర్ షాలెం రాజు మీద వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, మహిళల మీద అనుచిత వ్యాఖ్యలు చేసి అనరాని మాటలు అనడం మాకు ఎంతో బాధగా అనిపించిందని, ఇలాంటి మాటలు మాట్లాడి మా మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం అభ్యంతరం వ్యక్తం చేశారు , మహిళలను కించపరుస్తూ, మహిళలు పాటించే ఆచార వ్యవహారాలపై అసభ్యకరంగా మాట్లాడిన పాస్టర్ షాలెం రాజు వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.





# అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో అవగాహన సదస్సు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 17**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని హబ్షిపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్ ఐ తౌడా సత్యనారాయణ ఆదేశాల మేరకు పౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎలా చదవాలి ఈ సమాజంలో ఎలా ముందుకు పోవాలి అనే అంశాల ను పదో తరగతి అయిపోయిన విద్యార్థులకు భవిష్యత్తులో ఏవిధంగా చదివితే బాగుంటుందనే,ఉన్నత చదువులకు ఏ ఏ గ్రూపులు తీసుకోవాలని,వివిధ విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం చక్రపాణి,ఉపాధ్యాయ బృందం ఫౌండేషన్ సభ్యులు జోగు సాగర్ మహారాజ్ అనిల్,సూర్యతేజ,బలరాం,రాజు,బాబు,రాజు,పాల్గొన్నారు.





# రామునిపట్లలో భూభారతి రెవెన్యూ సదస్సు

**భూ భారతిలో ప్రతీ భూసమస్యకు పరిష్కారం**

**చిన్నకోడూర్,జూన్ 17(సిద్దిపేట పవర్):** భూ భారతి చట్టంలో ప్రతీ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తహశీల్దార్ సలీం తెలియజేశారు. మండల పరిధి రామునిపట్ల గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సు నిర్వహించి. గ్రామస్తుల నుంచి దరఖాస్తులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 20తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ని ర్వహిస్తామని చెప్పారు. భూ బాధితులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సదస్సులు లో తాసిల్దార్ కు ఎన్ ఎస్ యు ఐ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రె. మధు కాంగ్రెస్ నాయకులు సాల్వలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కుమార్ , బొల్లం.చంద్రం, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతరాజు శంకర్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాణిక్యం, రజకుల సంఘం అధ్యక్షులు దేవయ్య, ప్రజా ప్రతినిధులు,తాసిల్దార్ సలీం ,మల్లికార్జున, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# మృతుని కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేసిన రాచమల్ల ఉపేందర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం జూన్ 17:** జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన ముక్కెర బాల్ నర్సయ్య సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు.కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యంతో ఉండాలని తెలిపారు. అదేవిధంగా మృతుని కుటుంబానికి రూ. 5000/ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వీరితో పాటుగా కేశపూరం పెద్దులు ముక్కెర భాస్కర్ ఆకారం నర్సింలు ముక్కర ఇస్తారి ముక్కెర బాలయ్య ముక్కెర నర్సింలు ముక్కెర నర్సింలు ముక్కెర బాల కృష్ణ తదితరులు ఉన్నారు.





# గోల్కొండ బోనాల ఏర్పాట్ల పై ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం





**సిద్దిపేట పవర్ హైద్రాబాద్ బ్యూరో జూన్ 17:**

ఆషాఢ మాస బోనాలు సందర్భంగా తొలి బోనం ఈ నెల 26న గోల్కొండ బోనాలతో ప్రారంభం అవుతున్నాయి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలు గా హైదరాబాద్ షాన్ గోల్కొండ నుండి తొలి బోనం ప్రారంభం అవుతుందని,

ఆషాఢ మాస నెల రోజుల పాటు ఈ బోనాలు జరుగుతున్నాయి అన్నారు.గతంలో జరిగిన లోటుపాట్లు లేకుండా భక్తులకు అసౌకర్యం లేకుండా ఈ ఉత్సవాలు జరుపుకోవాలి,అధికారుల బాధ్యత గా ఉంటూ అమ్మవారికి సేవ చేసుకునే అవకాశం దొరికిందని బాధ్యత గా పని చేయాలని అధికారులను కోరారు. ముఖ్యమంత్రి ఇప్పటికే బోనాల ఉత్సవాలకు నిధులు కేటాయించారని తెలిపారు. ఎం సి హెచ్ ఆర్ డి లో ఇప్పటికే బోనాల ఉత్సవాలపై రివ్యూ చేసుకున్నాం అని అన్నారు. ప్రముఖ దేవాలయాలకు ప్రముఖులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారనీ,తెలంగాణ లో సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో మంచి వ్యాపారాలతో అంతా మంచి జరగాలని భక్తులు అమ్మవారిని వేడుకోవాలన్నారు. 26న తొలి బోనం గోల్కొండ నుండి ఆషాఢ మాస బోనాలు ప్రారంభం అవుతాయనీ,రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటకులు తొలి బోనం గోల్కొండ లో జరిగే ఉత్సవాలు పాల్గొనేలా చేయాలన్నారు.సమాచార ప్రసార శాఖ బోనాల ఉత్సవాల పై ప్రజలకు చరిత్ర సమాచారం ఇవ్వాలన్నారు. ప్రపంచ సాంకేతికత పెరిగిన ఆషాఢ మాస బోనం నెత్తిమీద పెట్టుకొని వస్తున్నాం అని,గోల్కొండ బోనాలకు అధికారుల తో సమన్వయంతో పని చేయాలి అన్నారు.పోలీస్ లు ఎక్కడ ఇబ్బందులు లేకుండా భద్రత చర్యలు చేపట్టాలన్నారు. కోట కింద భక్తుల క్యూ ఎక్కువగా ఉంటుంది బారికేడ్లు ఏర్పాటు చేసి జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అన్నారు.జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది ఉండేలా చూసుకోవాలి , తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని,నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని,అదనంగా జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు.హెల్త్ క్యాంప్ లు , అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలి

షి టీమ్ లు ఏర్పాటు చేసి మహిళలకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలన్నారు.

అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ విభాగం అప్రమత్తంగా ఉండాలి.. అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.గోల్కొండ కు ఆర్టీసి హైదరాబాద్ లోని పలు బస్ స్టాప్ ల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని,మహిళలకు ఉచితంగా బస్సులు ఉన్నాయి కాబట్టి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు.

సమాచార ప్రసార శాఖ లైవ్ టెలికాస్ట్ చేస్తుంది.. సాంస్కృతిక శాఖ తో సమన్వయం చేసుకోవాలన్నారు.టూరిజం నుండి హరిత హోటల్ లు ,లేక్స్ టూరిజం స్పాట్స్ పై డిస్ ప్లే చేయాలన్నారు.

బోనాల ఉత్సవాలు విజయవంతం చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు.

రాజకీయాలకు కులాలకు మతాలకు అతీతంగా హైదరాబాద్ ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా ఆషాఢ మాస బోనాలు వేడుకలు ఉండాలన్నారు.సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి డిప్యూటి మేయర్ మోతే శ్రీలత,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యేలు కౌసర్ మొహినుద్దీన్,రాజేష్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, దేవాదాయ శాఖ,జీహెచ్ ఎంసీ , పోలీస్ రెవెన్యూ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి రూ.5000/- ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం జూన్ 17:** జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన ముక్కెర బాల్ నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకురాలు చిలుకూరి సులోచన మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా మృతుని కుటుంబానికి రూ. 5000/ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. వీరితో పాటుగా జూపల్లి మహేందర్ కుకునూరి కృష్ణ ముక్కెర భాస్కర్ ముక్కెర ఇస్తారి దెశెట్టి భాస్కర్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో రుణ మెళా

**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జగదేవపూర్ బ్రాంచ్ మేనేజర్ వి. వెంకటేశ్వర్లు**



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం జూన్ 17:** జగదేవపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో రుణ మెళా నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జగదేవపూర్ బ్రాంచ్ మేనేజర్ వి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జగదేవపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జగదేవపూర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి రుణ మెళాను మండల వ్యాప్తంగా ఉన్నా గ్రామీణ ప్రజలు సదా అవకాశామును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రుణ మేళా ఉదయం 9.గంటల నుండి సాయంత్రం 3.గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రుణ మేళా ఇవ్వనున్న లబ్ధిదారులకు గొర్రెల లోన్,మేకల లోన్,డైరీ ఫామ్ లోన్,గోల్డ్ లోన్,వెకిల్ లోన్, హౌసింగ్ లోన్, లోన్లు ఇవ్వబడుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు తప్పకుండ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మృతునీ కుటుంబానికి బీ యల్ ఆర్ ట్రస్ట్ అధినేత చిలుకూరి మధుసూదన్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం జూన్ 17:**

జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన ముక్కెర బాల్ నర్సయ్య అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే చిలుకూరి బాల్ రెడ్డి ట్రస్ట్ అధినేత బి ఆర్ య స్ పార్టీ నాయకుడు చిలుకూరి మధుసూదన్ రెడ్డి చిలుకూరి రాంరెడ్డి బాధిత నిరుపేద మృతుని కుటుంబానికి రూ. 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిరుపేద కుటుంబాలకు ఎల్లపుడూ అండగా ఉంటానని తెలిపారు. వీరితో పాటుగా బోయిని పుల్లయ్య యాట మల్లయ్య బోల్లు పెద్దలు మాజీ ఎంపీటీసీ కొన్నె జయమ్మ జూపల్లి బంగారి బోయిని నర్సింలు గొల్లెన నర్సింలు ముక్కెర నాగరాజు ముక్కెర నర్సింలు ఆకారం నర్సింలు కేశాపురం పెద్దులు ముక్కెర ఇస్తారీ బాలయ్య అశోక్ శేఖర్ పరమేశ్వర్ బాబు నర్సయ్య సుధాకర్ తదితరులు ఉన్నారు.



# ట్యూబర్ క్లోసిస్ టీబీ వ్యాధినీ తరిమి వేద్దాం

**డిప్యూటీ డిఎంహెచ్వో గజ్వేల్ డాక్టర్ శ్రీనివాస్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం జూన్ 17:** గజ్వేల్ అహ్మదిపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంపాక్ట్ ప్రాజెక్ట్ టీబీ అలర్ట్ ఇండియా వారి ఆధ్వర్యంలో డి యం హెచ్ ఓ పల్వాన్ కుమార్ ఆదేశాల మేరకు టీబీ అవగాహన టిబి వ్యాధి నిర్మూలనలో విజయవంతమైన వ్యాధిగ్రస్తులు టీవీ చాంపియన్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ మొదటి దశలో గుర్తించినట్లయితే తొందరగా టీవీ బారిన పడకుండా చూడొచ్చునని మందులు సక్రమంగా వాడినట్లయితే పూర్తిగా అరికట్టవచ్చునని అన్నారు. టీవీ చాంపియన్ గా టీవీ వ్యాధి నుండి విముక్తి పొందిన వారిని అభినందించారు. టీవీ వచ్చిన వారిలో ముఖ్యంగా బరువు తగ్గడం దగ్గుతో తెమడ రావడం జ్వరం రావడం ఒళ్ళు నొప్పులు రావడం ఆకలి మందగించడం గుర్తించి తెమడ పరీక్ష చేపించుకొని టీబీ వ్యాధిని గుర్తించాలని ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడినట్లయితే టీబీ వ్యాధిని అరికట్ట వచ్చునని అన్నారు శ్రీనివాస్ డీయల్ టిబి అలర్ట్ ఇండియా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాను టీవీ రహిత జిల్లాగా మార్చాలని ఒక లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ప్రణయ్ కుమార్ డాక్టర్ బల్బీర్ సింగ్ డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ మహారాజ్ పారామెడికల్ సిబ్బంది ఏఎమ్స్ ఆశా కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

